క్లుప్తంగా

పేదలకు దుస్తుల పంపిణీ



బాన్సువాడ: మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బీర్కూర్‌లో పేద వారికి దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం నాయకులు కంతం అంబయ్య మాట్లాడుతూ.. దసరా పురస్కరించుకుని పేదవారికి దుస్తువులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, మాట్లాడే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని కొనియాడారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ఉద్యోగులు శ్రీనివాస్, మల్‌దొడ్డి విఠల్, మేకల విఠల్, కంతం శ్రీనివాస్, సానేపు గంగారాం, గంగాధర్ తదితరులున్నారు.

జీపీ సిబ్బందికి..



మాచారెడ్డి: అక్కాపూర్ గ్రామానికి చెందిన ముత్యాల లక్ష్మీనరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నరసింహారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బందికి శుక్రవారం దసరా సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. పేదలను గుర్తించి పండగ సందర్భంగా దుస్తులు వితరణ చేసిన నరసింహారెడ్డిని జీపీ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు..



భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వా సుపత్రితో పాటు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉన్న రోగులకు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురాం రాజమౌళి శుక్రవారం పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే 16 మంది అనాథలకు రూ.37 వేల విలువ చేసే నిత్యావసర వస్తువులు, కొత్త దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా రోజుని అనాథలు కూడా సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో దుస్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు.. ఆయన వెంట ఎంపీహెచ్ ఈవో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌ల అప్పగింత



భిక్కనూరు: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు శుక్రవారం భిక్కనూరు ఎస్సై సాయికుమార్ అందజేశారు. గజ్వేల్‌కు చెందిన పోతరాజు సుభాష్, జంగంపల్లికి చెందిన రుద్రబోయిన కిషన్, కాచాపూర్‌కు చెందిన స్వామి, భిక్కనూరుకు చెందిన రామిండ్ల రాజలింగం, పెద్దమల్లారెడ్డికి చెందిన కమ్మరి రాజు, భిక్కనూరుకు చెందిన అబ్దుల్‌కు, తాటికొండ బాబులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై-2 రాంచదర్ నాయక్, పోలీసులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రి నేత్ర వైద్య సహాయాధికారి హరికిషన్ కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మోతిబిందు నిర్ధారణ, కంటి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్ నిమిత్తం బాన్సువాడకు పంపిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

అష్టాదశ శక్తిపీఠాలను దర్శించుకున్న సబ్ కలెక్టర్



బాన్సువాడ/బాన్సువాడ రూరల్: దేశాయిపేట్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మండపంలో ప్రతిష్ఠించిన అష్టాదశ శక్తిపీఠాల అమ్మవారి విగ్రహాలను శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు సబ్ కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. పంతులు రామస్వామి, తుల శ్రీనివాస్, రాధాకృష్ణ, జాయ హన్మాండ్లు, కృష్ణమూర్తి, విజయలత పాల్గొన్నారు.



కామారెడ్డిఅర్బన్:సీతారామాంజనేయ స్వామి ఆలయ మండపం వద్ద..



తిర్మన్‌పల్లిలో..



తాండూర్‌లో..



తాడ్వాయిలో..

మహిషాసురమర్దినిగా దుర్గమ్మ

సామూహిక హోమాలు, ప్రత్యేక పూజలతో దేవీ శరన్నవరాత్రి వేడుకలు జిల్లా వ్యాప్తంగా అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిదో రోజు అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



దేవునిపల్లిలో మహిషాసురమర్దిని రూపంలోని దుర్గామాత వద్ద కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు



భవానిపేటలో పూజలు చేస్తున్న భక్తులు



కామారెడ్డిఅర్బన్: అమ్మవారికి మంగళహారతులిస్తున్న భక్తులు



తుంకిపల్లిలో కాంగ్రెస్ నేత రవీందర్‌రెడ్డి



రామారెడ్డి: గాంధీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో చండీ హోమం



బీబీపేట: అమ్మవారికి 21 రకాల నైవేద్యాలు



పిట్లంలో పార్వతీదేవికి పల్లకీ సేవ



ఇబ్రహీంపేట్‌లో ..

ధర్మంపై జరిగే దాడులను ఎదుర్కోవాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ధర్మంపై జరిగే దాడులను ప్రతి ఒక్కరు ఎదుర్కోవాలని ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిలో విజయదశమి ఉత్సవాలను ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి వందేళ్లు పూర్తయ్యాయన్నారు. నాయకులు శ్రీకాంత్, తులసి, వినోద్ తదితరులున్నారు.



ఎల్లారెడ్డిలో ఉత్సవాలకు హాజరైన కార్యకర్తలు

దసరా వేడుకలకు తరలిరావాలి

కామారెడ్డి రూరల్: దసరా వేడుకల్లో భాగంగా గర్గుల్‌లో శనివారం సాయంత్రం జరగబోయే రావణ దహన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దసరా ఉత్సవ కమిటీ చైర్మన్ చింతల రవితేజ గౌడ్ తెలిపారు. కళాకారులతో కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. అధ్యక్షులు భీమ్ రెడ్డి ఉపాధ్యక్షులు గంగారాం , తదితరులు పాల్గొన్నారు.

రావణ దహనానికి ముమ్మర ఏర్పాట్లు

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో దసరా పండగ రోజున దహనం చేసే రావణ ప్రతిమకు ముమ్మర ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం గ్రామ శివారులోని ఎల్లమ్మ గుట్ట వద్ద రావణ దహన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ యేడు కూడ రావణుడి ప్రతిమ రూ.10 వేల ఖర్చుతో భారీగా తయారు చేయిస్తున్నారు. మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఆర్యసమాజ్ నుంచి ఊరేగింపు ప్రారంభమవుతుందని ఆర్య సమాజ్ సభ్యులు తెలిపారు.



మద్నూర్‌లో తయారు చేస్తున్న రావణుడి ప్రతిమ

ప్రశాంతంగా జరుపుకోవాలి



నిజాంసాగర్(జుక్కల్): దేవీశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా వెల్గనూర్‌లోని దుర్గామాతను శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దర్శించుకున్నారు. అమ్మదయతో జుక్కల్ నియోజకవర్గ ప్రజలు దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలె మల్లికార్జున్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, రామలింగం, సంపత్‌రెడ్డి తదితరులున్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శివ పార్వతుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అన్నదాత చింతల దుర్గానరేశ్ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిపారు. కార్యమానికి జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, వైస్ చైర్మన్ గొట్టం నర్సింలు, మండల బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, రమేష్‌గౌడ్, మహేందర్ హాజరయ్యారు.

దసరా వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



రెడ్డిపేటలో జెండాను సిద్ధం చేస్తున్న భక్తులు

రామారెడ్డి: మండల వ్యాప్తంగా నేడు నిర్వహించే దసరా వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రెడ్డిపేట, ఇసన్నపల్లి గ్రామాలలో పొడవైన జెండాను దసరా రోజు ఎగరేయడం ఆచారంగా వస్తోంది. ఈ జెండాల కట్టెను శుక్రవారం గ్రామస్తులందరూ కలిపి సిద్ధం చేశారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



బిచ్కుంద(జుక్కల్): రైతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, రైతులకు అండగా ఉంటానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో క్వింటాలు సోయాకు రూ.4892 మద్దతు ధరకు అమ్ముకోవాలన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లికార్జున్ అప్ప, సహకార చైర్మన్ బాలాజీ, నాయకులు విఠల్‌రెడ్డి, రవి పటేల్, గంగాధర్, నాగనాథ్ పటేల్ పాల్గొన్నారు.

‘అడిగిన వారికి సమాచారం అందిస్తాం’



కామారెడ్డి అర్బన్: తన పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో సమాచార హక్కు చట్టం అమలుకు చర్యలు తీసుకున్నామని, ఎక్కడైనా లోపాలుంటే తనకు నేరుగా తెలియజేయవచ్చని కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక కర్షక్ బీఎడ్ కళాశాలలో సహ చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స.హ.చట్టం వారోత్సవాల్లో డీఎస్పీ పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, ఇతర సమాచారం కోసం ప్రజలు ఎవరైనా దరఖాస్తు చేస్తే నిబంధనల ప్రకారం అందజేస్తామని అన్నారు. కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎ సలీం, ప్రతినిధులు ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పరిశీలన



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): లింగంపల్లికలాన్, గోలిలింగాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులను గురువారం ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత కాంట్రాక్టర్లతో చర్చించారు. ఆయనవెంట ఇరిగేషన్ ఏఈ అక్షయ్ ఉన్నారు.

దోపిడీని అరికట్టాలి

మాచారెడ్డి: దేశాయ్ బీడీ కంపెనీలో జరుగుతున్న దోపిడీని ఆపాలని సీఐటీయూ కార్యదర్శి చంద్రశేఖర్, మండల నాయకుడు శ్రీహరి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మాచారెడ్డిలో మాట్లాడారు. కార్మికుల నుంచి తప్పుడు పద్ధతిలో వసూలు చేసిన కోట్లాది రూపాయలను కార్మికులకు తిరిగి ఇవ్వాలన్నారు. జిల్లాలోని మూడు దేశాయ్ కేంద్రాల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసిన దేశాయ్ యాజమాన్యానికి వ్యతిరేకంగా ఈనెల 16న ఆ బీడీ డివిజన్ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నాను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.



కేపీఆర్‌కాలనీలో కుంకుమ పూజలు



బీడీఎస్ఎస్ మండపం వద్ద ..



మద్నూర్‌లో దాండియా ఆడుతున్న మహిళలు



గజ్యానాయక్ తండాలో అన్నదానం

ఉద్యోగులకు సన్మానం



భిక్కనూరు: డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానిస్తున్న భారతి ఫౌండేషన్ ప్రతినిధులు



మైభాపూర్‌లో మహ్మద్‌నగర్ ఎంఈవో అమర్‌సింగ్ దంపతులను సన్మానిస్తున్న స్థానిక గిరిజనులు



తాడ్వాయిలోని శాఖ గ్రంథాలయంలో నూతన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

జిల్లాలో ఇటీవల ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన వారిని శుక్రవారం పలువురు సన్మానించారు. వారిని శాలువా, పూలమాలలతో సత్కరించారు. అలాగే మైభాపూర్‌లో ఎంఈవో అమర్‌సింగ్ దంపతులను స్థానిక గిరిజనులు సన్మానించారు. – సాక్షి నెట్‌వర్క్

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై విచారణ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్) దరఖాస్తులపై శుక్రవారం నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేటలో అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట ఎంపీడీవో ప్రభాకరచారి, ఇరిగేషన్ ఏఈ అక్షయ్, గోపాల్‌పేట, చీనూర్ పంచాయతీ కార్యదర్శులు కిష్టయ్య, నరేందర్ క్షేత్రస్థాయిలో ప్లాట్‌ను పరిశీలించారు. నిబంధనల ప్రకారం ప్లాట్ ఉన్నదా లేదా అని వారు ఆరాతీశారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై విచారణ కొనసాగుతుందని ఎంపీడీవో తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పరిశీలిస్తున్న ఎంపీడీవో సాజీద్ అలీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సయ్యద్ సాజీద్‌అలీ అన్నారు. ఆయన శుక్రవారం చిట్యాల, బ్రాహ్మణపల్లి, వంకాయ పల్లి గ్రామాలలో పర్యటించారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలలో ఉన్న మురికి, రోడ్డుకిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని సూచించారు. అలాగే మంచి నీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం నాటిన మొక్కలను కూడా పరిశీలించారు. ఎంపీవో సవితారెడ్డి, గ్రామ కార్యదర్శులు, జీపి సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్తం

కృష్ణానందస్వామి ప్రవచనాలు



కామారెడ్డి అర్బన్: స్థానిక జన్మభూమి రోడ్డులోని వివేకానంద యువజన సమాఖ్య శ్రీదుర్గాదేవి 20వ వార్షికోత్సవం సందర్భంగా మండపం వద్ద శ్రీరామకోటి జపలిఖిత ప్రచారకులు కృష్ణానందస్వామి శుక్రవారం దేవి భాగవత ప్రవచనాలు చేశారు. సమాఖ్య కార్యదర్శి ఆకుల భరత్‌కుమార్, అర్చకులు మత్స్యేంద్ర ప్రసాద్, దుర్గామాత మాలధారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

భిక్కనూరు: రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన బాలయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి శుక్రవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ నేతలు కుప్రియాల శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్ల బాపురెడ్డి, కందాడి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శబరిమాత ఆశ్రమంలో పల్లకీ సేవ



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శుక్రవారం పల్లకీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శబరిమాత దివ్యసమాధి, ప్రతిమ, చిత్రపటం, పాదుకలను రకరకాల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.

ఘనంగా బగళాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలో బగళాముఖి అమ్మవారి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్, బీసీ ఉద్యోగ సంఘం నాయకులు రేవంతప్ప, భక్తులు సతీష్, శివరాజ్, శైలేందర్ తదితరులున్నారు.

సద్దుల బతుకమ్మ సంబరాలు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): రాఘవపల్లిలో శుక్రవారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిలు తీరొక్కపూలతో బతుకమ్మలను తయారు చేశారు. గ్రామకూడలిలో బతుకమ్మలను ఉంచి మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. అనంతరం సమీపంలోని పోచారం ప్రధానకాలువలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం సద్దులను ఆరగించారు.